

# ఎల్లో సింగం

YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 332 | పేజీలు 22 | వెల 4/- | సోమవారం 17 నవంబర్ 2025




# సమానత్వానికి మార్గం.. నేషన్ ఫస్ట్



"నేషన్ ఫస్ట్" ఆలోచనతో ప్రతి నిర్ణయం తీసుకోవాలని, దేశాభివృద్ధి, సామాజిక–ఆర్థిక సమానత్వం కోసం పబ్లిక్ పాలసీలు కీలకం అని అమరావతి సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగం సందర్భంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్ తో కలిసి సదస్సులో పాల్గొని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో న్యాయవ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రధానిగా నరేంద్ర మోదీ దేశాన్ని సమగ్ర అభివృద్ధి దిశలో నడిపుతున్నారు" అని పేర్కొన్నారు. దేశంలోని పెద్ద ఎత్తున మానవ వనరులు, ఐటి, యువశక్తి వలన భారత్ 2047 నాటికి ప్రపంచ స్థాయిలో ప్రభావం చూపే దేశంగా మారతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, సమాన అవకాశాలు, సోషల్, ఎకనామిక్ సమానత్వం సాధించడానికి ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ నేషనల్ ఇంటరెస్ట్ ను ముందుగా ఉంచి ఆలోచించాల్సిన అవసరం."

- ప్రతి నిర్ణయం నేషనల్ ఇంటరెస్ట్ కోసం ముందుగా తీసుకోవాలి
- ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థ
- జస్టిస్ గవాయ్ మార్గదర్శనంతో దేశాభివృద్ధికి కొత్త దిశ
- మోడీ నేతృత్వంలో 2047 వరకు భారత ప్రభావం
- సమానత్వం కోసం పబ్లిక్ పాలసీల ప్రాముఖ్యత
- మానవ వనరులు, ఐటి అభివృద్ధి, ఉమ్మడి రాష్ట్రాల ప్రభావం
- అమరావతి సదస్సులో సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్, సీఎం చంద్రబాబు సమన్వయం

## సమాజానికి మార్గదర్శక పాఠం రాజ్యాంగం: జస్టిస్ గవాయ్

*అంబేద్కర్ దృష్టికోణంలో ప్రాథమిక హక్కులు, సమానత్వం, రిజర్వేషన్లు ప్రతి న్యాయవాదికి పాఠం కావాలి*




**అమరావతి, నవంబర్ 16(ఎల్లో సింగం):**

అమరావతి సదస్సులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ భారత రాజ్యాంగాన్ని "కాలానుగుణంగా మార్పులకు తెరిచిన స్థిరపత్రం"గా వివరిస్తూ, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సమతుల్యత, ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లు, మహిళల హక్కుల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. జస్టిస్ గవాయ్ అన్నారు, "రాజ్యాంగాన్ని అంబేద్కర్ స్థిరపత్రంగా చూడలేదుబీ సమాజ పరిస్థితులకు అనుగుణంగా సవరణలకు అవకాశం ఇచ్చారు. ఆయన ప్రసంగం ప్రతి న్యాయవాదికీ కంఠోపాఠం కావాలి." 1950 నుంచి 75 ఏళ్లలో 106 సవరణలతో రాజ్యాంగం ప్రజల ఆశయాలకు అనుగుణంగా మారుతూ, సామాజిక, ఆర్థిక సమానత్వం, న్యాయ పరిరక్షణను బలోపేతం చేస్తుందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. సదస్సులో ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలు జడ్జీలు, న్యాయవాదులు పాల్గొని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని చర్చించారు.

## ఎక్సలెన్స్ = రామోజీరావు






- 40 ఏళ్ల అనుబంధంలో ఏ ఫేవర్‌కి పిచ్చి పెట్టని నిజమైన నాయకుడు
- ప్రజల పక్షాన ఎప్పుడూ నిలిచిన అక్షరయోధుడు
- తెలుగు భాషకు నిరంతర సేవ, సృజనాత్మక పదాలతో నూతన చిహ్నాలు
- దూరదర్శి కలకు ప్రతీక రామోజీ ఫిల్మ్ సిటీ
- విలువల కోసం ఎల్లప్పుడూ సవాళ్లను స్వీకరించిన వ్యక్తిత్వం
- జర్నలిజం, విద్య, కళల ద్వారా సమాజానికి మార్గదర్శి
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు: భవిష్యత్ జ్ఞానపీఠ్ ప్రతీక
- సేవారంగం, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో స్పష్టమైన ప్రతిభ
- ప్రతిపక్షం లేని సమయంలో ప్రజల తరపున నిలిచిన ఒకే వ్యక్తి
- సాధారణ వ్యక్తి, అసాధారణ ఆలోచనల స్ఫూర్తి



# సమానత్వానికి మార్గం నేషన్ ఫస్ట్




- ఛాయ్ వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే భారత రాజ్యాంగమే కారణం
- దేశాభివృద్ధికి జస్టిస్ వంటి వారి గైడెన్స్ అవసరం.
- 75 ఏళ్ల రాజ్యాంగం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహణ... హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్

**అమరావతి, నవంబర్ 16(ఎల్లో సింగం) :**
నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీజేఐ జస్టిస్ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యాంగమే కారణమని అన్నారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని వివరించారు.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతున్నారు... వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు.. వన్ పర్సన్ - వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు ఉండవని... ఓటు హక్కు విషయంలో పేద-ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారత్ దేశం ఉందని చెప్పారు. ఓటు విషయంలో ఇంకా పేద-ధనిక తారతమ్యాలు ఉన్నాయని... ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సీఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే... ఈ తారతమ్యాలు మాయం అవుతాయని అభిప్రాయపడ్డారు. అందుకే నేను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని.. దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నానని సీఎం చెప్పారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని... ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని వివరించారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని... ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సీఎం చంద్రబాబు అన్నారు.

## గవాయ్ లాంటి వ్యక్తులు గైడ్ చేస్తూనే ఉండాలి

'జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా... చాలా సింపుల్ గా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు. సమానవత్వానికి సీజేఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... చాలా మంచి మనస్సున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అనే చెప్పారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు. గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని కోరారు. అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది... సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని సీఎం వివరించారు. తాను నేను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉన్నామని... మేం మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

## దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు

ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని.. పరిస్థితులు కూడా మారుతున్నాయని సీఎం చెప్పారు. చాలా దేశాలు యువత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని.. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదు. మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని.. భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని చెప్పారు. 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలనే విధాన నిర్ణయం తీసుకున్నామని... హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.











# ఎక్సలెన్స్ = రామోజీరావు




- 40 ఏళ్ల అనుబంధంలో ఏ ఫేవర్‌కి పిచ్చి పెట్టని నిజమైన నాయకుడు
- ప్రజల పక్షాన ఎప్పుడూ నిలిచిన అక్షరయోధుడు
- తెలుగు భాషకు నిరంతర సేవ, సృజనాత్మక పదాలతో నూతన చిహ్నాలు
- దూరదర్శి కలకు ప్రతీక రామోజీ ఫిల్మ్ సిటీ: సీఎం చంద్రబాబు
- విలువల కోసం ఎల్లప్పుడూ సవాళ్లను స్వీకరించిన వ్యక్తిత్వం
- జర్నలిజం, విద్య, కళల ద్వారా సమాజానికి మార్గదర్శి
- రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డులు: భవిష్యత్ జ్ఞానపీఠ్ ప్రతీక
- సేవారంగం, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో స్పష్టమైన ప్రతిభ
- ప్రతిపక్షం లేని సమయంలో ప్రజల తరపున నిలిచిన ఒకే వ్యక్తి
- సాధారణ వ్యక్తి, అసాధారణ ఆలోచనల స్ఫూర్తి
- రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





**హైదరాబాద్, నవంబర్ 16(ఎల్లో సింగం):** తెలుగుజాతి గర్వించే రామోజీరావు స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రామోజీ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయన్నారు. రామోజీ జయంతి సందర్భంగా ఆ అక్షరయోధుడికి ఘన నివాళులర్పిస్తున్నానని అన్నారు. రామోజీ రావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్ లెన్స్ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎక్స్ లెన్స్‌కి ప్రతిరూపం రామోజీరావు. సాధారణమైన వ్యక్తి అసాధారణమైన శక్తిగా తయారయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన దేన్నయినా వదులుకున్నారు. రామోజీతో నాది 40 ఏళ్ల అనుబంధం. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన జీవితంలో ఏ వ్యక్తిని చిన్న ఫేవర్ అడగిన సందర్భం లేదు. జనహితం కోసం ఏ పార్టీ నాయకులతోనైనా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. నిఖార్సయిన జర్నలిజంతో తెలుగుభాషకు ఆయన చేసిన చేవలు చిరస్మరణీయం. ఎక్కడ అవినీతి , అన్యాయం జరిగినా తన కలంతో ప్రజల పక్షాన బలంగా పోరాడారు. ప్రతిపక్షాలు లేనప్పుడు ప్రజల తరపున పనిచేసిన ఏకైక వ్యక్తి రామోజీరావు. ప్రతిపక్షం బలహీనంగా ఉంటే తానే అపోజిషన్‌గా పనిచేస్తానని చెబుతుండేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**ఉన్నత విలువలకు నిదర్శనం ఈనాడు**

ఐదు దశాబ్దాలుగా విశేష ప్రజాదరణతో ఈనాడు నడుస్తోందంటే సాధారణ విషయం కాదు. ఈనాడును ఉన్నతమైన విలువలతో రామోజీ రావు స్థాపించారు. సాధారణ వ్యక్తులకు మెరుగైన శిక్షణ ఇచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారు. . మిగిలిన పత్రికల్లో పనిచేసే సిబ్బందికి ఈనాడులో చేసే వారికి తేడా ఉంటుంది. రామోజీ లాంటి వారు పదిమంది ఉంటే సమాజాన్ని మార్చడం సాధ్యమే. ఎంత ఒత్తిడి వచ్చినా విలువల విషయంలో రాజీ పడలేదు. ప్రజాహితం కోసం ప్రభుత్వాలతో పోరాడి మనుగడ సాధించారు. ఆయన నెలకొల్పిన జర్నలిజం స్కూల్లో చదువుకున్న వారు దేశ వ్యాప్తంగా అనేక పత్రికల్లో రాణించారు. 50 ఏళ్ల తర్వాత ఏం చేయాలో ఆయన ఇవాళే ఆలోచిస్తారు. ఆయన దూరదృష్టికి నిదర్శనం రామోజీ ఫిల్మ్ సిటీ. 2 వేల ఎకరాల్లో ఫిల్మ్ సిటీని అత్యద్భుతంగా నిర్మించడం గొప్ప విషయమని సీఎం అన్నారు.

**తెలుగుభాషకు రామోజీ ఎనలేని సేవలు**

తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు ఎంతో సేవ చేశారు. కొత్త ఇంగ్లీషు పదాలకు ప్రత్యామ్నాయంగా ఆయన ఎన్నో తెలుగు పదాలను సృష్టించారు. రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తాను. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, సేవారంగం, కళలు, సంస్కృతి, యువ ఐకాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మహిళా సాధికారతలో సేవలందించిన విశిష్ట వ్యక్తులకు రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. ఈ రామోజీ అవార్డు భవిష్యత్తులో జ్ఞానపీఠ్, పులిట్జర్ స్థాయికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





# గూడూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**- ఎమ్మెల్యే సునీల్ కుమార్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**గూడూరు/తిరుపతి, నవంబర్ 16 (ఎల్లో సింగం)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడూరు మున్సిపాలిటీలో తొమ్మిది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలను పూర్తి చేస్తామని పనిచేస్తే టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం గూడూరు పట్టణంలో సుమారు 70లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభ కార్యక్రమానికి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక బాలాజీ నగర్ సెంటర్ వద్ద తుడా చైర్మన్ కి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. గూడూరు చెరువు కట్టను పరిశీలించారు వాకింగ్ ట్రాక్ కొరకు నిధులు మంజూరు చేయాలని తుడా చైర్మన్ నిఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సెంట్రల్ లైటింగ్ ప్రతిపాదనలకే పరిమితమైందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 70 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. త్వరలో అర్బన్ హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకువస్తామని మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు లైటింగ్ మౌలికవసతులు ఏర్పాటు చేస్తున్నామని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని తుడా తరుపున మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు ఈ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా మిత్రులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

**- విక్కుర్తి శ్రీనివాసరావు**

**నాగాయలంక (ఎల్లో సింగం):**



నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, ప్రజా సేవకుడు విక్కుర్తి శ్రీనివాసరావు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, జాతి నిర్మాణంలో మీడియా చురుకైన పాత్రను కొనియాడుతూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో మరియు పారదర్శకత్వాన్ని నిర్ధారించడంలో జర్నలిస్టుల కీలక భాగస్వామ్యతను హైలైట్ చేశారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం 'నాల్గవ స్తంభం' అని, ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో, సమాజంలో జరుగుతున్న వివిధ అంశాలను ప్రజలకు తెలియజేసే విధంగా జర్నలిస్టులు నిర్వర్తిస్తున్న పాత్ర అత్యంత కీలకమని విక్కుర్తి శ్రీనివాసరావు గుర్తించారు. ఈ సందర్భంగా, జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన సహకారులతో, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, తుంగల శ్రీనివాసరావు, విక్కుర్తి రాంబాబు, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ఈశ్వరరావు తదితరులు పాత్రికేయ మిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పాడేరులో భగవాన్ బిర్సా ముండా విగ్రహం ఆవిష్కరణ

**- పాల్గొన్న పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ**

**సీతంపేట నవంబర్16(ఎల్లోసింగం)**



గిరిజన మహావీరుడు భగవాన్ బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఆదివారం జన జాతీయ గౌరవ దివస్ బహిరంగ సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఒడిషా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్ని బిర్సాముండా విగ్రహాన్ని ఆవిష్కరించి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించేందుకు బిర్సా ఎనలేని కృషి చేశారని తెలిపారు. గిరిజన సంస్కృతి అంటే సనాతన భారతీయ సంస్కృతి అని, దీనిని పరిరక్షించేందుకు ప్రతి భారతీయుడు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిఐఐ సమ్మెట్ సూపర్ హిట్

**మూడు ప్రాంతాల ప్రగతే లక్ష్యం - స్వర్ణాంధ్ర సాధన ఏపీ సీఎం చంద్రబాబుతోనే సాధ్యం**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ,ఎమ్మెల్యేలు పులివర్తి నాని, పూతలపట్టు మురళి మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**చిత్తూరు (ఎల్లో సింగం):**

విశాఖపట్నం వేదికగా ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన సిఐఐ సమ్మెట్ సూపర్ హిట్‌గా ముగిశిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళి మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు, స్వర్ణాంధ్ర సాధన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రాల ప్రగతే ధ్యేయంగా ఈ సదస్సు విజయవంతం కాబడిందని పేర్కొన్నారు. సిఐఐ సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్లు పెట్టుబడులు, 613 ఒప్పందాలు, 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో చారిత్రాత్మక అడుగులు వేయబడ్డాయని, ఇప్పటికే గూగుల్ రాకతో విశాఖపట్నానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది, సదస్సు ద్వారా వైజాగ్ ఖ్యాతి మరింతగా పెరిగిందని వారికి తెలిపారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఏపీ సీఎం నారా చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా నారా లోకేష్ బాబు చిన్న వయస్సులోనుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశల శ్రమ చేస్తున్నారని, సదస్సు విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్రను గుర్తించారు. అలాగే, ప్రెస్ మీట్‌లో టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలను టిడిపి నేతలు ఖండిస్తూ, ఏవీఎస్ ఓ సతీష్ కుమార్ మరణానికి సంబంధించి కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, ఏపీ పోలీసులు నేరవారిని త్వరలో వెల్లడిస్తారని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్న ఉద్దేశ్యంతో ఈ సమ్మిట్ విజయాన్ని హర్షం వ్యక్తం చేశారు.

## సాక్ష్యలను తారుమారు చేసేందుకు సతీష్ హత్య

**- ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్**

**మంగళగిరి/తిరుపతి, (ఎల్లో సింగం):**

పరకామణిలో జరిగిన చోరీ కేసులో కీలక సాక్షి టీటీడీ మాజీ విజిలెన్స్ ఆఫీసర్ సతీష్ కుమార్ హత్యపై వైసీపీ నేతల పాలనపై తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఏపీ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ ఆదివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, వివేకా హత్య కేసులో సాక్ష్యాలను హతమార్చిన విధంగా, ఇప్పుడు పరకామణిలో కూడా ఒక్కొక్కరిని హతమారుస్తున్నారని, పోలీసులు తీసుకున్న ఫిర్యాదుదారులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. 2023లో భూమన కరుణాకర్ టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల్లోనే లోక్ అదాలత్‌లో రవికుమార్-సతీష్ కుమార్‌ల మధ్య సంతకాలు జరిగాయని,



సాక్షులను ఒత్తిడి చేస్తూ రాజీ చేయించటం జరుగిందని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎమ్.గిరిధర్ రావు రిపోర్ట్ ఇచ్చిందని ఆయన తెలిపారు. నరసింహయాదవ్ తెలిపారు, వైసీపీ నేతలు కీలక కేసుల సాక్షులను తొలగించడం ద్వారా న్యాయ ప్రక్రియను నిరోధిస్తూ వివేకా హత్య కేసు, పరిటాల హత్య కేసు, పరకామణి చోరీ కేసు 'తాడేపల్లి ప్యాలెస్'లో సృష్టించిన కుట్రల ఫలితమని. ఆయన తెలిపారు, వైసీపీ నేతలు భూమన కరుణాకర్ ప్రెస్‌మీట్ ద్వారా సతీష్ కుమార్ ఆత్మహత్యగా చూపించడానికి ప్రయత్నించారని, శ్రీవారి హుండీ డబ్బులు, ప్రసాదాలు, నెయ్యి లెక్కింపులో అవినీతి, ధనాన్ని వైసీపీ కుటుంబ సభ్యులు స్వాధీనం చేసుకోవడం.. ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తున్నాయన్నారు. నరసింహయాదవ్ డిమాండ్ చేశారు, విచారణలో ఉన్న అధికారులకు పూర్తి భద్రత కల్పించాలి, నిందితులను విచారణ పూర్తయ్యే వరకు అదుపులో ఉంచాలి, జగన్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి.. బహిరంగంగా విచారించాలి, పరకామణి కేసు సాక్షులను చంపే ప్రయత్నాలు జరగకుండా కడప రాజకీయాలకు తగిన చర్యలు తీసుకోవాలి.

# క్షత్రియ కార్తీక వనభోజన మహోత్సవంలో పాల్గొన్న జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు

**నందలూరు నవంబర్, 16 (ఎల్లో సింగం ప్రతినిధి)**

హైదరాబాద్ కైతలాపూర్ గ్రౌండ్‌లో క్షత్రియ కార్తీక వనభోజన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన క్షత్రియ కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు,క్షత్రియ సంఘ నాయకులు,రాజకీయ ప్రముఖులు హాజరై వనభోజనాన్ని ఆనందంగా సాగించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్, శ్రీనివాసరాజును యల్లటూరు శ్రీనివాస రాజు సన్మానిస్తూ సాంప్రదాయ పద్ధతిలో శాలువా కప్పి,ముద్రిత ప్రతిమ అందజేశారు. ఈ సందర్భంగా పరస్పరం సౌహార్దపూర్వకంగా మాట్లాడుకుంటూ సామాజిక సేవ,అభివృద్ధి కార్యక్రమాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల రాజు హర్షం వ్యక్తం చేస్తూ, క్షత్రియ సమాజ ఐక్యత, పరిరక్షణ,అభ్యున్నతి కోసం ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమం చివరలో నిర్వాహకులు అతిథులకు ధన్యవాదాలు తెలిపి,వనభోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.



# 2025 గిరిజన స్వాభిమాన ఉత్సవాల ముగింపు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఈనెల ఒకటి నుండి పదిహేను వరకు జాతీయ గౌరవ్ వర్షగా జరుపుకొంటున్న చివర రోజు శనివారం జరిగిన కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం ఎ వన్ కన్వెన్షన్ హాలులో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం లో పార్వతీపురం ఐటీడీఏ తరపున విడివికె స్టాలు,కంది కొత్త డాన్స్ లు, గిరిజన సహకార సంస్థ తరపున జిసిసి అటవీ ఉత్పత్తుల తో తయారుచేసిన ఆరోగ్య కరమైన అరకు వేలీ కాఫీ, రాజమంచిక్కుల్లు, కుంకుడు హెయిర్ వాష్ , త్రిఫలం రసం, తేనె, పెయిన్ బామ్, తదితర వివిధ రకాలైన వస్తువుల స్టాల్ లో పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు, మంత్రి సంధ్యా రాణి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ పాడేరు, సీతంపేట, చింతూరు, కె ఆర్ పురం ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు. పార్వతీపురం ఐటీడీఏ తరపున జీసీసీ డివిజనల్ మేనేజర్ జె రామారావు, జీసీసీ పార్వతీపురం బ్రాంచ్ మేనేజర్ ఎమ్. సాంబశివరావు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావన్ కుమార్ ఉత్సవాల్లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# బొబ్బిలిలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

### కీర్తిశేషులు సి.వై. చింతామణికి ఎమ్మెల్యే బేబినాయన నివాళి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

బొబ్బిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బొబ్బిలి పట్టణంలో జాతీయ పత్రికా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పత్రికా విలువలు, స్వేచ్ఛ కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబినా యన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బొబ్బిలి పట్టణంలో ఉన్న పత్రికా విలేకరు లు, పాత్రికేయులు కలిసి కీర్తిశేషులు సి.వై. చింతామణి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బేబి నాయన,పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు లు కీర్తిశేషులు సి.వై. చింతామణి విగ్ర హానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బేబినా యన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రి కా రంగం నాలుగో స్తంభం లాంటిదని. పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్య త అని ,బొబ్బిలి అభివృద్ధిలో విలేకరులం



దరూ తమ వంతు పాత్ర పోషించి, నిష్పక్షపా తంగా వార్తలను అందించి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బేబినాయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బొబ్బిలి కి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారికి వికృర్తి శ్రీనివాస్ విశేష పూజలు

పెదకళ్ళేపల్లి(ఎల్లో సింగం)

కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వరస్వామి వారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు వికృర్తి వెంకట శ్రీనివాసరావు విశేష పూజలు నిర్వహించారు. కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుంచి వికృర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు బుద్దు ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఆదివారం ఉదయం గణపతి పూజ, 11 మంది ఋత్వికులచే మహన్యాస పారాయణ, ఏకాదశ వార రుద్రాభిషేకములు, అన్నాభిషేకము కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి తులసి, మారేడు, మరువము, దవణం విశేష దళాలతో పండితులు బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో వికృర్తి శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతులు, వికృర్తి రాంబాబు, సుహాసిని దంపతులు, పెదప్రోలు పిఏసిఎస్ చైర్మన్ నాదెళ్ళ శరత్ చంద్ర బాబు దంపతులు, గ్రామ ప్రముఖులు తోట



కృష్ణాంజనేయులు, న్యాయవాది వికృర్తి రామకృష్ణ, అరజా నరసింహారావు, చల్లపల్లి మండల ప్రముఖులు మేకా శ్రీనివాసరావు, మేకా రాజేష్, మామిడిబత్తుల మోహనరావు, అరుణ దంపతులు, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, రేపల్లె ఈశ్వరరావు, ఎస్ పున్నయ్య చౌదరి లతో పాటు వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదంగా కార్తీక సమారాదన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి ఉపఖజానాధికారి పి వి పద్మనాభం ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన ర్లందరికీ కార్తీక వన సమారాధన కార్యక్రమా న్ని బొబ్బిలి లో ఉన్న సింహాల తోట బంగ్లా లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రంథాలయ పరి షత్ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, ప్రత్యేక అతిథిగా రోటరీ, కారు ణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు హాజరయ్యా రు. నిర్వాహకులు పద్మనాభం మాట్లాడుతూ నిత్యం కార్యాలయాల విధులలో సతమత మవుతూ బిజీగా ఉండే ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపేందుకు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామ న్నారు. ఈ కార్యక్రమానికి బాల భవన్, రాజాం, డాక్టర్ సుంకరి రమేష్ బృందం చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమా లు అలరించాయి. ఆహ్లాదకర వాతావరణం లో ఉద్యోగులందరూ కుటుంబాలతో గడిపా రు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రౌతు రామమూర్తి నాయుడు మాట్లాడుతూ అం దరూ కలిసిమెలిసి తారతమ్య భేదాలు లే కుండా ఐక్యంగా ఒకే చోట కలవడం మంచి పరిణామమని అన్నారు. ప్రత్యేక ఆత్మీయ అతిథి జె సి రాజు మాట్లాడుతూ మానవ సంబంధాలు మెరుగు పడేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. మాన వ సంబంధాలు బాగున్నప్పుడు కార్యాల యాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడు తుందన్నారు. స్నేహపూరితమైనటువంటి వాతావరణంలో ఇలా అందరం కలవడం శుభ పరిణామం అన్నారు. వివిధ శాఖలకు చెందినటువంటి అధికారులు, ఉద్యోగులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సం తోషంగా గడిపారు. ఆత్మీయ అతిథి శ్రీని వాసరావు చిలకలపల్లి, ఎన్జీవో నాయకులు రామారావు, సూర్యనారాయణ, శ్రీనివాసరా వు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన రాజాం బాలభవన్ చిన్నారులను రోటరీ మరియు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు, కార్యవర్గ సభ్యులు జి హెచ్ జి శర్మ సహకారంతో ఘనంగా సత్కరించారు ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.

అదేవిధంగా కార్యక్రమంలో కార్తీక సమారా దన కార్యక్రమానికి హాజరైన బొబ్బిలికి చెం దిన పాత్రికేయులను కె వాసు, పొలినాయు డు, జగదీష్, రామ్మోహన్,ఆచారి లను జాతీయ పాత్రికేయ దినోత్సవ నేపథ్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలకపల్లి శ్రీనివాసరావు, ఎన్ జి ఓ నాయకులు సూర్యనారాయణ, రామారావు గోపాల నాయుడు, చుక్కశ్రీను ,బి ప్రసాద్ ,గౌతమి ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పింఛన్ దా రులు పాల్గొన్నారు.

## తుర్లపాడులో కార్తీక వన సమారాధన మహోత్సవంలో ప్రభుత్వ విప్



నందిగామ(ఎల్లో సింగం)

పల్లగిరి గ్రామంలో చందర్లపాడు మండలంలో తుర్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి హాజరై, ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. కార్తీక మాసం పవిత్రతను ప్రతిబింబించేలా వన సమారాధనలో భక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. వనమూలికల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించే సందేశాలు అందించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కార్తీక మాసం ఆధ్యాత్మికత, పర్యావరణ పరిరక్షణకు ప్రతీక అని, ఇలాంటి వన సమారాధనలు ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలతో కలిసి జరుపుకునే ఈ మహోత్సవాలు సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

## నల్లల మునిశేషిరెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి నివాళి



పాణ్యం, నవంబర్ 16(ఎల్లో సింగం):

నంద్యాల జిల్లా పాణ్యం మండలం కౌలూరు గ్రామానికి చెందిన బైరెడ్డి వర్గం, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ తాలూకా అధ్యక్షులు, నల్లల మునిశేషి రెడ్డి(96) ఆదివారం వయోభారంతో మృతి చెందారు. మునిశేషిరెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కౌలూరు గ్రామంకు చేరుకొని మునిశేషిరెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళ్లు అర్పించిన, ఆయన కుటుంబ సభ్యులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి పరమార్శించి సంతాపం తెలిపి, సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొదటి తరం రాజకీయ నాయకులుగా, విలువలతో కూడిన రాజకీయాలు చేసి, ఆనాటి తాలూకా అధ్యక్షులుగా మునిశేషిరెడ్డి పనిచేశారని ఆయన సేవలు కొనియాడారు.

## పల్లగిరి గ్రామంలో నూరు భాషా సంఘం ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్

నందిగామ(ఎల్లో సింగం)



మండలంలో పల్లగిరి గ్రామంలోని అమ్మ గార్డెన్స్‌లో నూరు భాషా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం భవ్యంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొనగా, నూరు భాషా సంఘం చైర్మన్ షేక్ నాగుల్ మీరా ప్రత్యేక అతిథిగా పాల్గొని సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం అభివృద్ధి, భాషా పరిరక్షణ, సామాజిక స్పృహ పెంపొందన వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. స్థానిక యువతలో భాషా వైవిధ్యం, సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడానికి సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "సంఘాలు సమాజ నిర్మాణానికి కీలక పాత్ర పోషిస్తాయి. నూరు భాషా సంఘం భాషా పరిరక్షణతో పాటు సామాజిక సేవలో కూడా ముందంజలో ఉండటం అభినందనీయం" అని అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కళింగ వైశ్యుల సేవానిరతి అందరికీ ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

కళింగ వైశ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక, సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందరికీ ఆదర్శప్రాయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం పార్వతీపురం మండల శివారులలోని సీతారాంపురం మామిడి తోటలో జరిగిన కళింగ వైశ్యుల వన సమారాధనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కళింగ వైశ్యులు నిర్వహించే కార్యక్రమాలు గమనిస్తుంటే సమాజంపై వారికి ఉన్న బాధ్యత అర్థమవుతుందని అన్నారు. వారు వ్యాపారాలు వారు చేసుకుంటూ మిగిలిన సమయాన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవలో గడపడం వారికే చెల్లిందని అన్నారు. పండగ వాతావరణాన్ని తలపించే విధంగా వనసమారాధనలు నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ వలన వారిలో ఐక్యమత్య వాతావరణం నెలకొని, మరిన్ని మంచి కార్యక్రమాల నిర్వహణకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చిన కళింగ వైశ్యుల కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, వారికి ఏ అవసరం వచ్చినా అండగా నిలబడి తన సంపూర్ణ సహాయ సహకారాలతో పాటు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.



# ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి సీఎం కీలక నిర్ణయం

## - మెహర్ ఖాన్ కృతజ్ఞతలు



**నందలూరు, నవంబర్, 16 (ఎల్లో సింగం ప్రతినిధి)**

ఉమ్మీద్ పోర్టల్ కోసం నిర్ణయించిన డిసెంబర్ 5వ తేదీ చివరి గడువును పొడిగించాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటానని, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అధికారిక లేఖ రాస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినారు. ముఖ్యమంత్రి స్పందనపై తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ యువనాయకులు పఠాన్ మెహర్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం సమాజానికి అవకాశాల విస్తరణ, సంక్షేమం, విద్య మరియు ఉపాధి మార్గదర్శకత కోణంలో ఈ నిర్ణయం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌ను పూర్తిగా ముస్లిం సమాజం నిర్వహించేలా చేస్తామనే హామీతో మైనారిటీల విశ్వాసం మరింతగా పెరిగిందని మెహర్ ఖాన్ అభిప్రాయపడ్డారు. మైనారిటీల హక్కులను రక్షించే దిశగా ప్రభుత్వ సంకల్పం స్పష్టమైందని అన్నారు. ముస్లిం మైనారిటీ అభివృద్ధి విషయంలో సీఎం చూపుతున్న స్ఫూర్తిదాయక దృష్టికోణం ప్రశంసనీయం. ప్రభుత్వంతో కలిసి సమాజ అభ్యున్నతి కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము అని పఠాన్ మెహర్ ఖాన్ పేర్కొన్నారు.

# ప్రమాద బీమా అమలులో దేశానికి ఆదర్శం సింగరేణి

## - సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు

## - కోటి రూపాయల చెక్కుల పంపిణీతో పాటు మహిళలకు తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహం

**కొత్తగూడెం, నవంబర్ 16(ఎల్లో సింగం):**

సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు అమలు చేస్తున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బాలరామ్, ఐఆర్ఎస్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని, ఇటీవల ఖమ్మంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్ అబ్దుల్ అజీమ్ కుటుంబానికి రూ.1 కోటి, 2024లో రైలు ప్రమాదంలో మరణించిన బట్టు రాజేశ్వర రావు కుటుంబానికి రూ.40 లక్షల బీమా చెక్కులను ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రకటించారు.




సింగరేణి సంస్థ బ్యాంకులతో ముందుగా చర్చించి, ప్రతి ఉద్యోగికి రూ.1.25 కోట్లు వరకు ప్రమాద బీమా అందించే విధంగా వ్యవస్థను రూపొందించడం విశేషంగా ఉందని ఆయన అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా రూ.40 లక్షల వరకు బీమా అమల్లో ఉందని, ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలు లేదా ప్రభుత్వ సంస్థల్లో లేనట్టుగా ప్రత్యేకమని వివరించారు. అంతేకాక, సి.ఎస్.ఆర్. కార్యక్రమాల కింద ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల మహిళలకు తేనెటీగల పెంపక శిక్షణ, బాక్స్‌లు, సంబంధిత కిట్లు పంపిణీ చేశారు. శిక్షణ పొందిన మహిళలు మొదటిసారి సేకరించిన తేనెను ఆవిష్కరించి, నాణ్యమైన తేనె ఉత్పత్తి చేసి మార్కెటింగ్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సింగరేణి ఈ విధమైన బీమా, శిక్షణా మరియు సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా ఉద్యోగుల సంక్షేమాన్ని, స్థానిక మహిళల ఆర్థిక సాధికారతను, గ్రామీణ అభివృద్ధిని సుస్థిరంగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్) ఆర్సి. ఏజేఎం మురళీధర్ రావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కార్పొరేట్ గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘ (ఐఎన్టియూసి) ఎస్.పితాంబర రావు సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు, తేనెటీగల పెంపకం దారులు సింగరేణి అదికారులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్‌లో విద్యార్థులకు సువర్ణావకాశం

## - ఉచిత కోచింగ్ కోసం ఈ నెల 26లోగా దరఖాస్తుల ఆహ్వానం

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ (UPSC) కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక అడుగు వేశాయి. 2026 సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష కోసం అర్హులైన అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఉచిత కోచింగ్ పొందాలనుకునే అభ్యర్థులు నవంబర్ 13, 2025 నుండి నవంబర్ 26, 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్ 27వ తేదీన హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చు, అలాగే నవంబర్ 30వ తేదిన టెంటిటివ్ స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుంది. అలాగే డిసెంబర్ 10న టెంటిటివ్ కామెంసెమెంట్ టెస్ట్ ఉంటుంది. కోచింగ్ కార్యక్రమంలో అభ్యర్థులకు శిక్షణతో పాటు, వసతి, భోజనం మరియు స్టడీ మెటీరియల్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తుంది. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి, ఈ కోచింగ్ ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థుల కోసం ఉద్దేశించబడింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంట్రన్స్ టెస్ట్ (స్క్రీనింగ్ టెస్ట్) నిర్వహించి, అందులో సాధించిన మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి.

ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత శాఖ యొక్క అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు లేదు. సమగ్రమైన శిక్షణ ద్వారా, రాష్ట్రం నుండి ఎక్కువ మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించాలని ప్రభుత్వం ఈ సందర్భంగా ఆకాంక్షించింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలి.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

విశాఖ నగరం అక్కయ్యపాలెంలో ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్టు ద్వారా అయ్యప్ప మాలధారులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బిక్షను ఏర్పాటు చేసారు. బలిజిపేట మండలం, అజ్జాడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అక్కెన జగన్మోహన్ స్వామి ఆహ్వానం మేరకు అయ్యప్పమాలధారులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదివారం బిక్షను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అక్కడ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అయ్యప్ప మాలదారులకు స్వయంగా వడ్డించి భక్తిభావాన్ని చాటుకున్నారు. అంతకు ముందు పీఠానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.

# ఎంఆర్సికు స్థల సమస్య



**సీతంపేట నవంబర్ 16 (ఎల్లోసింగం)**

సీతంపేట మండల కేంద్రంలో రీసోర్స్ సెంటర్ భవనం ఏర్పాటుకు స్థలసమస్య వెంటాడుతుంది. దీంతో ప్రస్తుతం స్థానికబాలురగిరిజనఆశ్రమం పాఠశాలలోఒక చిన్న గదిలోఇరుకు గదిలో విధులు నిర్వహిస్తున్న ఎంఇఒ, సిబ్బందిఎంఆర్సి కార్యాలయం నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల సీతంపేటమండలానికి ఎంఆర్సి భవనానికి రూ.53 లక్షలు మంజూరైంది. అంతవరకుబాగానే ఉంది. ఇప్పటికే నెల రోజులు గడుస్తున్నా భవనం ఇంకాప్రారంభించలేదు. ఎందుకంటే స్థల సమస్య వెంటాడుతుంది. అధికారుల దృష్టికిస్థల సమస్యను తీసుకుని వెళ్లినా ప్రయోజనం కనిపించలేదు. ఇటీవల ఎంఆర్పిఅధికారులు పిజిఆర్ఎస్‌లో విన్నవించినా స్థలం రెవెన్యూ అధి కారులుచూపించలేదు. స్థలం లేకపోవడంతో భవనం నిర్మాణం సాగడం లేదు. దీనిపైఎంఇఒ ఆనందరావు వద్ద ప్రస్తావించగా, ఇప్ప టికే ఐటిడిఎ పిఒకు, తహశీల్దార్ కు,ఎపిఒకు వినతి పత్రం సమ ర్పించినా, ఇంతవరకు స్థలం చూపించలేదనిసమాధానం ఇచ్చారు.

# అనారోగ్యంతో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరామ్ చిన్నబాబు



మదనపల్లి (ఎల్లో సింగం): మదనపల్లి నియోజకవర్గం శివాలయం చైర్మన్ కొప్పాల వెంకటరమణ భార్య అమరావతి గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా బాధపడుతున్నారని తెలుసుకొని మీనాక్షి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సందర్భంగా అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ,శివాలయం డైరెక్టర్లు వరప్రసాద్, ప్రకాష్ నాయుడు, మల్లిక, టిడిపి నాయకులు పఠాన్ ఖాన్,దుర్గాప్రసాద్,జెసి రెడ్డప్ప, బిజెపి యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలి

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం)**

పాల్వంచ టౌన్, మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కార్తీకమాస వన సమారాధన సందర్భంగా ఆదివారం పాల్వంచ లిమున్నూరు కాపు సంక్షేమ సంఘం,భద్రాచలం డివిజన్ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. కార్తీక మాసం వనభోజనాల.కార్యక్రమాల్లో కొత్వాల.పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని,వారు రాజకీయంగా, సామాజికంగా,ఆర్థికంగా, ముందుండాలన్నారు. మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా కుల సభ్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని.కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక వన సమారాధన ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## దర్బార్ హెూటల్ అధినేత సునీల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

దర్బార్ హెూటల్ అధినేత సునీల్ తల్లి, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ రజియా సుల్తానా స్వర్గస్తులు కావడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సౌందర్య నారాయణమూర్తి నగర్ లో గల సునీల్ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర , రజియా సుల్తానా, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సునీల్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతిని ప్రకటించారు.ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు ఉన్నారు.

# మానవసేవే–మాధవసేవతో పేదవారికి సహాయం చేయాలి

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం)**

పాల్వంచ టౌన్. మానవసేవే మాధవ సేవ అనే నానుడితో సమాజంలోని ప్రతి ఒక్కరు పేదవారికి సహాయం చేయాలి అని.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని తోగ్గుడెం గ్రామంలో జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బేరా శ్రీలక్ష్మీ నాయకత్వంలో చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని 30 కుటుంబాలకు రగ్గులు దుప్పట్లు పంపిణీ.చేశారు.ఈ సందర్భంగా కొత్వాల వాటిని పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నారు.పేదవారికి తగునంత సహాయం చేస్తే భగవంతుడు దీవిస్తాడని కొత్వాలఅన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సునీల్,గ్రామస్తులు సోడే సతీష్,కీసర రామ్మూర్తి,భూక్య గిరిప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ శ్రీను, చింతలచెరువు రమేష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ఐరాల (ఎల్లో సింగం):** పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం,పొలకల గ్రామపంచాయతీ, మల్లారపల్లెలో జరిగిన ఐరాల మండలం తెలుగు దేశం పార్టీ మాజీ మండలాధ్యక్షులు వి గిరిధర్ బాబు, శ్రీమతి లావణ్య దంపతుల కుమారుడు వి.రాజశేఖర్, శ్రీమతి సాయి శివాని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, కూటమి, నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

### కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం):**



కొత్తగూడెం జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యలపై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

### *- తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్*

**భద్రాద్రి కొత్తగూడెం, (ఎల్లో సింగం)**



ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్గా ప్రసిద్ధి చెందిన పాత్రికేయరంగం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఇందులో జర్నలిస్టుల పాత్ర కీలకమని సీనియర్ జర్నలిస్ట్ చార్మినార్ న్యూస్ ఎడిటర్ ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 16 జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా సమాజం లో దీని విశిష్టత ను ఈ పత్రికా ప్రతినిధి కి ఆయన తెలియజేసారు. ఆధునిక ప్రపంచంలో జర్నలిస్టులు శక్తివంతమైన భూమిక పోషిస్తారనీ. వ్యవస్థలు సక్రమంగా కొనసాగటానికి పారదర్శకత, జవాబుదారితనం అవసరంనీ. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వుంటూ సమస్యల సాధనలో తమ వంతు కృషి చేస్తూ నిరంతరం పాత్రికేయరంగంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నదనీ. జర్నలిస్టులను మిర్రర్ ఆఫ్ సోసైటీగా అభివర్ణిస్తారనీ. కేవలం వార్తలు అందించటమే కాకుండా సమస్యల పరిష్కారం కై వివిధ సూచనలు చేయడం. సామాజిక , ఆర్థిక, రాజకీయ, విద్యావిషయక, సాంకేతిక, ఆరోగ్యసంబంధిత, ఇతర అనేక అంశాలను జనసామాన్యానికి అర్థమయ్యే భాష లో చైతన్యపరచడం. ప్రభుత్వం పనితీరును వాచ్ డాగ్గా నిరంతరం జాగరూకత తో పరిశీలిస్తూ అర్హులైన వారికి పథకాలు అందటం లో అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తారు కనుక ఈ రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్గా వ్యవహరిస్తారనీ. బాధ్యతాయుత పాత్రికేయ రంగం, ఇందులో జర్నలిస్టుల క్రియాశీలత ను ప్రజలకు తెలియజేయటానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతుందని, రానున్న సమాజంలో "జర్నలిజం" ఉజ్వల భవిష్యత్ కలిగివుంటుందని వారు ఆకాంక్షించారు.

# ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన

### లక్కీడ్రా నిర్వహించిన ఎస్.కె.టి గ్రూప్స్ - బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం):**

మణుగూరు టౌన్. జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలంలో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



# 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు

**నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలి - సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం, ఎల్లో సింగం**

కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన మెగా జాబ్ మేళ కార్యక్రమం లో సింగరేణి సంస్థలో పనిచేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియమకాలలో భాగముగా 374 మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ లు ముఖ్యఅతిధిలుగా హాజరై అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణిలో 2,165 ప్రత్యక్ష ఉద్యోగాలు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్య మంత్రి , ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది అని అదే విధంగా, మరొక 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నాం అని, సంస్థలో చేరే సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేసి, ఇప్ప టికే 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించటం జరినది అని, కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచి, దాదాపు 200 మంది కుటుంబాలకు లబ్ది చేకూరినది అని తెలిపారు.కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు మాట్లాడుతూ136 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావటం చాలా సంతోషం అని, అలాంటి క్రమం తప్పకుండా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

ఈ కార్యక్రముంలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,గుర్తింపు సంఘం ఏఐటియూసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్)అండ్ ఆర్సి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు రాజకీయ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# పార్వతీపురంలో ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**పార్వతీపురం (ఎల్లో సింగం ప్రతినిధి):**

పార్వతీపురం మన్యం జిల్లాలో మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో 72వ అఖిలభారత్ సహకార వారోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం విభాగంలో జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం సూపరిండెంట్ ఆర్.రమణమూర్తి AR విచ్చేసిరి. మొదట మండల మహిళా సమాఖ్య అధ్యక్షరాలు ఎస్ సరోజినీ సహకార పథకాన్ని ఎగురవేశారు.ఎం.రమేష్ బాబు సహకార విద్యాధికారి సహకార గీత ఆలపించిరి. తదనంతరం జరిగిన సమావేశంలో సభకు ఎం.ఎం.ఎస్ అధ్యక్షురాలు ఎస్ సరోజిని సభాదీక్ష వహించి,తదుపరి ఆమె మాట్లాడుతూ మాకు ఈ సహకార సంఘంతో విడదీయలేని బంధం ఉన్నది మహిళా అభ్యుదయానికి ఎంతో కాలం నుండి మాకు మంచి చేయోతనిచ్చి సహకార వ్యవస్థ తరుపున సహకార అధికారులు మాకు ఆదుకుంటున్నారు. ఈ వారోత్సవ కార్యక్రమం మా ఎం.ఎం.ఎస్ లో జరపడం మాకు ఆనందదాయకం.దీనివలన మాకు మంచి అవగాహన కలుగుతుందని అధికారులు చెప్పినవి తప్పనిసరిగా పాటిస్తామని ఇంకా ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నాము అని అన్నారు ముఖ్యఅతిథి ఆర్ రమణ మూర్తి ఉపనిశిస్తూ సహకార వ్యవస్థ 1995 మ్యాక్స్ యాక్ట్ లో రిజిస్టర్ అయిన గ్రామైక సంఘాలను మేము జిల్లా సహకార అధికారి వారి సహకారంతో అనేక సంఘాలను రిజిస్టర్ చేసి వారికి సహకార వ్యవస్థలోకి తీసుకువచ్చి ప్రభుత్వ పథకాలు గాని ఇతర ఇతరమైనవన్నీ కూడా వాళ్లకు వచ్చే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నాము వారి పేదరికాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జోనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీ ఎం రమేష్ బాబు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సభ్యుల ఉద్దేశించి గ్రామ అభివృద్ధిలో సహకార సంఘాలు ఎం లేని కృషి చేస్తూ సంఘ సభ్యులకు ప్రజలకు ముఖ్యంగా మహిళా సంఘాలకు కూడా అభివృద్ధి పథంలో నడిపించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ విజయవాడ మరియు జాతీయ సర్కార్ యూనియన్ న్యూఢిల్లీ రాష్ట్ర సహకార శాఖ మాత్యులు కింజరా పశ్చిమ నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ ఏ బాబు ఉత్తర్వులతో ఏపీఎస్సీయూ మేనేజింగ్ డైరెక్టర్ ఆలీ అక్బర్ భాష సూచనల మేరకు మన రాష్ట్ర మొత్తం మీద అన్ని జిల్లాల్లో అన్ని సంఘాలలో ఈ వారోత్సవములు జవహర్లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14 నుండి 20 తేది వరకు ప్రతి సంవత్సరం కూడా సహకార వారోత్సవ కార్యక్రమాలు జరుపుతూ వస్తున్నాము ఆ విధంగా ఈ సంవత్సరం 72వ అఖిల భారత సహకార వారోత్సవ కార్యక్రమం అనేది జరుపుతూ మహిళలకు అవగాహన కార్యక్రమం అనేది ఈ వారోత్సవ సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను అని అన్నారు మరియు ఈ సందర్భంగా వెలుగు సీసీలు సిబ్బంది వివిధ స్వయం సహాయక పరస్పర సహకార సంఘం సభ్యురాలు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలతో వారోత్సవానికి హాజరైన వారందరికి పూలతో నివాళులర్పించి చివరగా సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ మధు వందల సమర్పణతో ఈనాటి 72వ అఖిల భారత సహకార వారోత్సవ కార్యక్రమం ముగింపు జరిగినది.





## హామీ నెరవేర్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల జిల్లా, నవంబర్ 16(ఎల్లో సింగం ప్రతినిధి):**

*నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద గతంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భక్తుల సౌకర్యం మేరకు బోర్ వేపిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా ఆదివారం రూ. 2.70 లక్షల వ్యయంతో ఎంపీ నిధులతో పవర్ బోర్ వేయడం జరిగిందని నందికొట్కూరు మున్సిపాలిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణ జమ్మిచెట్టు ఉత్సవ సమితి సభ్యులు బీటెక్ రాజు, శ్రీధర్ వెంకటేష్, శేఖర్ , భాను ప్రకాష్ , నాగ్ రాజు, రేవంత్, తదితరులు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం రోజు జమ్మిచిట్టుకు ప్రత్యేక పూజలు చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇక్కడి భక్తుల ఇబ్బందులు చూసి, భక్తులవిన్నపం మేరకు బోర్ వేయిస్తా అని మాట ఇవ్వడం, ఆ హామీ మేరకు పవర్ బోర్ వేయడం జరిగిందని, మా అభ్యర్థనను అంగీకరించి భక్తుల సౌకర్యార్థం బోర్ వేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.*

# కుప్పంలో దారుణం

**అసువులు తీసిన ఆర్థిక లావాదేవీలు - వరుసకు సోదరుడే యముడు - నేర చరిత్ర కలిగిన నిందితుడు**

***బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హామీ***

**కుప్పం, నవంబర్ 16(ఎల్లో సింగం):**

అసువులు తీసిన ఆర్థిక లావాదేవీల ఘటన కుప్పం పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూసింది. కుప్పం పట్టణం పలార్లపల్లి పరిధిలోని జగనన్న కాలనీలోని ఒక ఇంటిలో పాతిపెట్టి ఉన్న యువకుడి శవం బయటపడడం స్థానికంగా కలవరం లేపింది. యువకుడి హత్య ఆదివారం నాడు వెలుగు చూడడంతో పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. మృతుడి వరసకు సోదరుడే యముడే ప్రాణాలు తీశారని స్థానికంగా విస్తృత ప్రచారం జరుగుతోంది. మృతుడు ఒకప్పుడు కుప్పం మండలం దలవాయి కొత్తపల్లి గ్రామంలో నివాసం ఉన్న శ్రీనాథ్ గా పోలీసులు గుర్తించారు. మృతుడు సుమారు ఐదు సంవత్సరాలకు ముందు ఉద్యోగారీత్యా కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరంలో స్థిరపడ్డాడు. అయితే గత నెల 27వ తేదీ నుండి శ్రీనాథ్ కనిపించడం లేదంటూ బెంగళూరు నగరంలోని అత్తిబెలే పోలీసులకు మృతుడి భార్య ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న కర్ణాటక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం కిడ్నాప్ కేసుగా అనుమానించి చివరికి హత్య కేసుగా తేలినట్టు పోలీసులు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న కర్ణాటక పోలీసుల దర్యాప్తులో శ్రీనాథ్ చివరిసారిగా కుప్పం రావడం జరిగిందని, అతని వరసకు చిన్నాన్న కుమారుడు అయిన ప్రభాకర్ ను కలిసినట్టుగా మృతుడి కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందన్నారు. ఈ దిశగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అనుమానితుడిని అదుపులోనికి తీసుకొని విచారించగా హత్య వృత్తాంతం వెలుగు చూసిందన్నారు. అనంతరం కర్ణాటక పోలీసులు కుప్పం పోలీసులకు సమాచారం అందించి, కుప్పం తాసిల్దారు సమక్షంలో మృతుడిని పాతిపెట్టిన ఇంటిలో త్రవి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని చూడగానే అతని భార్య బంధువుల రోదన స్థానికులను కలచివేసింది. ఆర్థిక లావాదేవీలే తన భర్త ప్రాణాలు తీసిందంటూ మృతుడి భార్య విలపించింది. అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావడంతో ఆర్థికంగా తమకు ఎలాంటి ఇబ్బందులు లేదని, తమ జీవితం ఎంతో ఆనందంగా సాగుతుండదని ఆమె తెలిపారు. తమ ఆర్థిక స్తోమత చూసి తమ దగ్గరి బంధువు, స్వయానా తన భర్తకు పిన తండ్రి కుమారుడు అయిన ప్రభాకర్ వ్యాపారం పేరిట తమను ఆర్థిక సాయం కోరడం జరిగిందన్నారు. క్రమేపి వ్యాపార లాభాలలో వాటా ఇస్తామని నమ్మించి సుమారు 40 లక్షల రూపాయలు తన భర్త వద్ద నుండి ప్రభాకర్ తీసుకోవడం జరిగిందన్నారు. నెలవారి లాభాలు తెచ్చి ఇస్తానని సొమ్ము తీసుకున్న ప్రభాకర్ ఎంతకు సొమ్ము తిరిగి ఇవ్వకపోవడంతో తాము ఇచ్చిన సొమ్మైనా తిరిగి ఇవ్వమని తన భర్త నిందితుడిని కోరినట్టు తెలిపారు. తీసుకున్న సొమ్ము తిరిగి ఇస్తానని నమ్మించి, కుప్పం వచ్చి సొమ్ము తీసుకొని వెళ్లవలసిందిగా నిందితుడు మృతుడిని కుప్పం పిలిపించుకున్నట్టు మృతుడి భార్య తెలిపారు. సొమ్ము తిరిగి ఇవ్వకపోగా తన భర్తను నిందితుడే హతమార్చి ఉంటారని మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నిందితుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తిగా కుప్పం పట్టణంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. గతంలో సైతం నిందితుడు ఒక హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించి, జైలు నుండి విడుదలై బయటకు రావడం జరిగిందని, అలాంటి నేర చరిత్ర కలిగిన వ్యక్తి తిరిగి హత్య చేసి ఉండవచ్చు అని స్థానిక ప్రజలు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శవాన్ని వెలుకి తీసిన పోలీసులు శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. అయితే శ్రీనాథ్ మృతి లోని నిజా నిజాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి కే యం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు స్థానిక టిడిపి నాయకులు అయినా కడ అడ్వైజరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, 12వ వార్డు పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్ తదితరులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతోపాటు తెలుగుదేశం పార్టీ సైతం అండగా ఉంటుందని, అవసరమైతే జరిగిన ఘటనపై పూర్తి వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. హత్య కేసు పై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, నేరం రుజువైతే నిందితుడిని చట్టరీత్యా కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం తరుపున చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.





మృతుడు శ్రీనాథ్ (ఫైల్ ఫోటో)



నిందితుడు ప్రభాకర్ (ఫైల్ ఫోటో)